# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శనివారం 26 ఆగష్టు 2023 — 8 పేజీలు


## హరితహారం లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలి



### జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :** తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించే విధంగా అధికారులు కృషిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్...

2లో...

## ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోవాలి



### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నస్పూర్, ప్రభాతవార్త** జిల్లాలోని అల్ప సంఖ్యాక వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న 100 శాతం రాయితీ రుణాల ఆర్థిక చేయూత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, బెల్లంపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ జక్కుల శ్వేతతో కలిసి 100 శాతం రాయితీ రుణాల లబ్దిదారులకు చెక్కుల అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మైనారిటీలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 73 మంది అర్హులైన లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశామని, ఈ నిధుల వినియోగాన్ని పరిశీలిస్తామని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల నియోజక వర్గంలో 39 మంది, బెల్లంపల్లి నియోజక వర్గంలో 27 మంది, జన్నారంలో 7 మంది....

2లో...

## డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ



వివరాలు 2 లో..



- వరలక్ష్మి వ్రతం రోజున గృహప్రవేశాలు ప్రారంభించిన మంత్రి
- హాజరైన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులు



**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ సమీపంలో గల నాగనాయిపేట్ వద్ద నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చగా, మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి లబ్ధిదారులనుద్దేశించి మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం రోజున గృహప్రవేశం చేయడం ఆనందంగా ఉందన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు మహిళల పేరుమీదనే ఇస్తున్నామని, ఇది మహిళా సమాజానికి ఎంతో గొప్పక్షణం అని అన్నారు. ఇక్కడ మొత్తం 1020 డబుల్‌బెడ్‌రూమ్‌లు నిర్మించడం జరిగిందని, కలెక్టరేట్ వద్ద 420 నిర్మించగా, సిద్దాపూర్ వద్ద 600, మొత్తం 2000 డబుల్‌బెడ్‌రూమ్‌లను నిర్మించడం జరిగిందన్నారు. 34 వార్డులకు సంబంధించిన ఇండ్లను 50 కోట్ల రూపాయలతో...

## "యువత ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు... సాగాలి"



- ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి
- రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి
- మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్
- మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**నస్పూర్, ప్రభాతవార్త** చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, యువత ఉన్నతల లక్ష్యాన్ని ఎంచుకొని, లక్ష్యం దిశగా ముందుకు సాగాలని మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టినిటీ హై స్కూల్ విద్యార్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్స్, మహిళా చట్టాలు, భద్రత పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్ హాజరై మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ మహిళల భద్రత, రక్షణ కోసం....

2లో...

## భక్తి ప్రపత్తులతో వరలక్ష్మీ వ్రతం

- పది కాలాలపాటు సౌభాగ్యంగా ఉండాలని, దీర్ఘ సుమంగళీ వ్రతం
- నస్పూర్‌లోని ఆదిత్య ఉన్నత పాఠశాలలో నిష్టతో వ్రతమాచరించిన ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు, పాఠశాల పోషకులు...



2లో...

# భక్తి ప్రపత్తులతో వరలక్ష్మీ వ్రతం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి:** శుక్రవారం రోజున నస్పూర్‌లోని ఆదిత్య ఉన్నత పాఠశాలలో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన మహిళా మణులు, విద్యార్థినిలు ఈ వ్రతాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారతీయ సనాతన సంస్కృతి, సంప్రదాయాలలో 'శ్రావణ మాసం' అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందని ఈ మాసంలో అందరి ఇళ్లు మామిడి తోరణాలు పసుపు గడపలతో, ముత్తైదువుల రాకపోకలతో కళకళ లాడుతూ ఉంటాయి. ఈ మాసంలో ముఖ్యమైన వ్రతాలు 1) శ్రీ వరలక్ష్మీ వ్రతం 2) శ్రీ మంగళ గౌరీ వ్రతం, శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం వరలక్ష్మీ, మంగళ వారాలలో మంగళ గౌరీని పూజించా లన్నారు, శ్రీ వరలక్ష్మీ మంగళగౌరీ వ్రతాలు ఆచరించడం వల్ల మహిళలకు సౌభాగ్య కరమైన "ఐదవతనం" కలకాలం నిలుస్తుందని ప్రతీతి శ్రావణ మాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకుంటామన్నారు. వరలక్ష్మీ దేవి, విష్ణుమూర్తి భార్య, హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మీ దేవీని కొలుస్తారు. ఈ పూజలు



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండుగను ముఖ్యంగా వివా హమైన అతివలు నిర్వహిస్తారు. వరలక్ష్మీ దేవతను పూజిస్తే అష్టక్ష్ములను పూజించిన ఫలం లభిస్తుందనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా యువతులు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు సంపద లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం

**-వరలక్ష్మీ వ్రతం చేయుటకు నవవధువులకు నియమాలు....**

తొలిసారిగా నవ వధులు ఈ వ్రతాన్ని ఆచరించేటప్పుడు తల్లిగాని, అత్తగాని పక్కనే ఉండి వ్రతాన్ని చేయించడం శ్రేష్టం. అలాగే తొలి వాయనాన్ని తల్లికి ఇవ్వడం ఉత్తమం, ఒకవేళ అందు బాటులో లేనట్లయితే అత్తగారికి ఇవ్వాలని పెద్దల వాక్కు. వ్రతాన్ని ఆచరించే మహిళలు వ్రతాన్ని ఆచరించే ముందు రోజు ఆచరించిన రాత్రి తప్పనిసరిగా ఉప వాసం చేయాలి. వ్రతాన్ని ఆచరించే సమయాలలో దాంపత్య సుఖానికి దూరంగా ఉండాలి. తప్పని సరిగా కాళ్లకు పారాణి, చేతు లకు గోరింటాకు, ఆభ రణాలు ధరించాలి. వ్రత అనం తరం తప్పనిసరిగా ఐదుగురు ముత్తైదులకు వాయనాలు సమ ర్పించాలి. కొత్తగా వివాహ మైన స్త్రీలు తమ మాంగల్యాన్ని పది కాలాలపాటు పచ్చగా కాపాడమని కోరుతూ మంగళ గౌరీ వ్రతం కూడా శ్రావణ మాసంలో వచ్చిన మంగళ వారాలో మంగళ గౌరీని పూజి స్తారని తెలిపారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల దీర్ఘ సుమంగ ళీయోగం, భోగభాగ్యాలు, సుఖ సంతోషాలు కలుగుతాయని పురాణాలు పేర్కొం టున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.పుష్ప, జి. రమాదేవి, బి.రమ్య, ఎస్.శైలజ, సిహెచ్.శిరీష, ఎం.మానస, కె.రజిత, పి.రజిని, బి.రాజమణి, జి.లలిత, బి.సుజాత తదితర మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూతను
# సద్వినియోగం చేసుకోవాలి

నస్పూర్, ప్రభాతవార్త




**మొదటి పేజి తరువాయి:** లబ్దిదారులను ఎంపిక చేసి, చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. 2వ విడత కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గానికి 120 మంది చొప్పున 360 మంది లబ్దిదారులను ఎంపిక చేసి వారం రోజుల్లోగా చెక్కులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని, రాయితీ రుణం పొందిన లబ్దిదారులు అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం లక్ష్యాలను
# పూర్తిస్థాయిలో సాధించాలి

కుమ్రంం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి:** తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించే విధంగా అధికారులు కృషిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ రోడ్డు భవనాలు శాఖల ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి ఉద్యానవన శాఖల అధికారులు, సింగరేణి కార్మికులతో హరితహారం కార్యక్రమం నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్, మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. సంపద వనాలలో భాగంగా నీటిపారుదల కాలువ ప్రక్కన రహదారులకు ఇరువైపులా ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు ఖాళీ స్థలాలలో మొక్కలు నాటాలని తెలిపారు. నాటిన ప్రతీ మొక్కకు జీయో టాకింగ్ చేయాలని, ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, గత మూడు వారాలలో నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. స్వతంత్ర భారత వజ్రోత్స వాల ముగింపులో భాగంగా ఈనెల 26న చేపట్టనున్న దశాబ్దివనం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలన్ని పూరిస్థాయిలో సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

నస్పూర్, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి:** యువత ఉన్నతల లక్ష్యాన్ని ఎంచు కొని, లక్ష్యం దిశగా ముందుకు సాగాలని మంచి ర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టినిటీ హై స్కూల్ విద్యార్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్,ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్స్, మహిళా చట్టాలు, భద్రత పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్ హాజరై మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ మహిళల భ ద్రత, రక్షణ కోసం పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని భరోసా కల్పించడం కోసం షీ టీమ్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. విదార్థిలనిపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు, ఉమెన్ సేఫ్టీ, షీ టీమ్స్ ప్రాముఖ్యత తెలిపారు. తాత్కాలిక ఆనందాలు, ప్రలోభాలకు గురై యువత భవిష్యత్తు నాశంన చేసుకోవద్దన్నారు. షీ టీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్‌ను ఆర్టీసి బస్సులు, బస్టాండ్‌లు, సినిమా హాల్స్, స్కూల్స్, కళాశాలు, ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేశామని, వేధింపులకు గురయ్యే విద్యార్థినిలు, మహిళలు షీ టీమ్‌కు ఫిర్యాదు చేయాల న్నారు. విద్యా ర్థినిలు, మహి ళలు అత్యవసర పరిస్థి తుల్లో స్థానిక పోలీసులకు గానీ, డయల్ 100కి గానీ ఫోన్ చేసి తక్షణ సహాయం పొందా లన్నారు. విద్యా ర్థులు, యువత ఇంటర్నెట్ విపరీ తంగా వినియోగిస్తూ సైబర్ నేరాల బారిన పడుతున్నారని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా సైబర్ నేరాల బారినపడితే వెంటనే 1930కి గానీ, డబ్లుడబ్లుడబ్లు. సైబర్‌క్రైమ్. జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో గానీ ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. బాలికలు, మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలు తీసుకొచ్చిందని తెలిపారు. మోటార్ వెహికిల్ యాక్ట్ నియమ, నిబంధనలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే తమ గమ్య స్థానాలకు క్షేమంగా చేరుకుంటారని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వలన ప్రమాదాలు జరిగే అశకాశం ఉందని, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, నంబర్



ప్లేట్ లేని, రిజిస్ట్రేషన్ లేని వాహనాలు నడుపకూడదని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే ప్రతిఒక్కరు విధిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ కె.నరేష్ కుమార్, సైబర్ క్రైమ్ ఇన్స్‌పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, మంచిర్యాల షీ టీమ్ ఎస్సై హైమ, షీ టీమ్ సిబ్బంది, ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ థామస్, టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి:** ఖర్చు చేడయం జరిగిందని, 43 బ్లాకులలో ఉన్న ఈ ఇళ్లను మహిళల పేరుమీదనే పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. వీటిని అమ్మడంగాని, ఎవరికైనా అద్దెకు ఇవ్వడం గాని చేయరాదని అన్నారు. అలా చేస్తే వారి పేరుమీద ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ పట్టా రద్దు అవుతుందని అన్నారు. కరెంటు, మంచినీరు, ఇతర ఏమైన సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని, ఎవరూ కూడా సొంతంగా మరమ్మత్తులు చేడానికి ప్రయత్నించరాదని అన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ పథకానికి చాలా డిమాండ్ ఉందని, స్థలం కొరత వల్ల అందరికి సాధ్యపడదని అలాంటి వారికోసం ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ పథకంలో భాగంగా సొంత జాగా ఉన్నవారికి ప్రభుత్వం 3 లక్షల రూపాయల సహాయం అందిస్తుందని అన్నారు. ఇక్కడ సీసీ కెమెరాలు కూడా ఉంచడం జరుగుతుందని, రోడ్డుకూడా వేయడం జరుగుతుందన్నారు. అందరి అభ్యర్థన మేరకు ఈ ప్రాంతంలో హనుమాన్ ఆలయం కూడా నిర్మించడానికి సిద్దమన్నారు. పనులను కూడా వెంటనే



మొదలుపెట్టి నిర్మింపచేజేస్తామన్నారు. ఇక్కడి కౌన్సిలర్లు, చైర్మెన్ సహాయ సహకారాలు అందిస్తారన్నారు. అనంతరం కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ శ్రావణమాసంలో శ్రావణ శుక్రవారం రోజున మీరందరూ గృహప్రవేశాలు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ ఒక్కరోజు దాదాపు 1000 ఇళ్లను పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు. మొత్తం 43 బ్లాకులు ఉన్నాయని, ప్రతీ బ్లాక్‌కు ఒక వార్డు మెంబర్‌ని ఎన్నుకుని ఏవైనా సమస్యలు ఉంటే వార్డు మెంబర్లకు తెలియజేస్తే వాళ్లు సంబంధిత అధికారులకు తెలియజేసే అవకాశం ఉంటుందన్నారు. ఏమైన సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తే అన్నిశాఖల అధికారులు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. ఒకవేళ నీటి సమస్య తలెత్తినట్లయితే ఇందుకోసం రెండు బోర్‌వెల్‌లు కూడా వేయించడం జరిగిందన్నారు. వాటి ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. 8 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం ఉన్న ట్యాంకులో రెండు రోజులు సరిపడా 4 లక్షల లీటర్లకు మాత్రమే సరిపోతుందని,అదనంగా 4 లక్షల లీటర్ల నీరు ఉంటుందని అన్నారు. ఇక్కడ ఇద్దరు వీఆర్‌వోలను నియమించడం జరుగుతుందని, వారు నిరంతరం పర్యవేక్షణ చేస్తారన్నారు. లబ్దిదారులకు కలెక్టర్ శ్రావణశుక్రవారం వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, డీఎస్పీ గంగారెడ్డి, ఆర్డీవో, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వందశాతం టీచర్ పోస్టులను భర్తీ చేయాలి

**- నిరుద్యోగులకు న్యాయం చేయాలి**

**- 6612 పోస్టుల నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి**

**- పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు వాగ్మారే మహేంధర్**




*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

విద్యాశాఖ మంత్రి ప్రకటించిన టీచర్ పోస్టులను వ్యతిరేకిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో భైంసా డివిజన్ కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ 2017 సంవత్సరంలోనే 16000 విద్యావాలంటీర్లకు ప్రభుత్వం భర్తీ చేస్తే ఈ ఆరు సంవత్సరాలలో రిటైర్ అయిన ఉపాధ్యాయ పోస్టుల్లో ఖాళీగా పెరిగి, ఇప్పుడు 24 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే విద్యాశాఖ మంత్రి కేవలం 6612 టీచర్ పోస్టులను అంటే 25 శాతం మాత్రమే నోటి ఫికేషన్ విడుదల చేయడం అంటే నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టడమే అవుతుందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంతో తూతూ మంత్రంగా కేవలం 25 శాతం పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల పట్ల కేసీఆర్ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని విమర్శించారు. వెంటనే ఇప్పు డిచ్చిన 6612 వేల టీచర్ పోస్టుల నోటి ఫికేషన్‌ను రద్దు చేసి పూర్తి స్థాయిలో కొత్తగా నోటిఫికేషన్ విడుదల చేయాలని లేకపోతే పిడిఎస్‌యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నవీన్, జిల్లా నాయ కులు రాజారాం, గంగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్‌ను సన్మానం



*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

అంతర్జాతీయ వృద్దుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ముందుగా అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు పూర్తిస్థాయిలో ఓటింగ్‌లో పాల్గొనుటకు కృషిచేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతీ పోలింగ్ కేంద్రాల్లో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి వాలంటీర్లను ఏర్పాటుచేసి వృద్దులకు, పిడబ్లుడి ఓటర్లకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్క పోలింగ్ కేంద్రాలలో వృద్దులకు వీల్‌చైర్ ఏర్పాటుచేయుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈసారి ఎన్నికల నిర్వహణలో హోం ఓటింగ్‌ను ఎన్నికల నియమ నిబంధనలతో పొందుపర్చడం జరిగిందని, ఇందుకోసం పిడబ్లుడిలు 40 శాతం కంటే ఎక్కువగా ఉన్న వాళ్ల అలాగే వృద్దులకు 80 సంవత్సరాలు పైబడిన వారికోసం హోం ఓటింగ్ ఏర్పాటుచేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఈ హోం ఓటింగ్‌కి ఎలక్షన్ ఓటింగ్ రోజుకు 5 రోజుల ముందుగానే 12డి ఫారం ద్వారా అప్లై చేసినట్లయితే వారు ఇంటి నుంచి ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాలతో పోలిస్తే పట్టణాల్లో ఓటింగ్‌శాతం తక్కువగా ఉందని ఈసారి ఓటింగ్ శాతాన్ని పెంచాలని అన్నారు. స్వీప్ ఆక్టివిటి ద్వారా ఓఉటింగ్‌శాతం పెంచేందుకు కృషి చేస్తున్నామని, ఈసారి ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా ఓటువేసి దేశాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ గత ఓటింగ్ వారి వారి అనుబవాలను వారి సలహాలను సూచనలను తీసుకోవడం జరిగింది. సీనియర్ సిటిజన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నడి రోడ్డుపై మహిళ ప్రసవం

**- అందని ఐటీడీఏ అంబులెన్స్ సేవలు**

**- మూడు గంటల ప్రసవ వేదన.. మగశిశువుకు జన్మ**

**- మెడికల్ ఆఫీసర్ నిర్లక్ష్యమే కారణం ?**



*పెంబి, ప్రభాతవార్త :*

దేశం కొత్త కొత్త సాంకేతికతతో చంద్రుడిపైకి రాకెట్‌లను పంపి సంబరాలు చేసుకుంటున్న వేళ నేటికి రోడ్డు మార్గం లేక కనీస సౌకర్యాలకు నోచుకోలేని స్థితిలో నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని గ్రామాలు ఉన్నాయనడంలో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఒకవైపు ఏళ్లతరబడి పాటించిన పాలకులు మండలంలోని ఆదివాసి గ్రామాలను కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమవడం పలు విమర్శలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళ్తే పెంబి మండలంలోని తులసీపేట గ్రామానికి చెందిన ఆదివాసి మహిళ గంగామణికి గురువారం రాత్రి పురిటినొప్పులు వచ్చాయి. దీంతో అక్కడి గ్రామాలకు రోడ్డు మధ్య వాగు ఉండడం దానిపై నిర్మించిన నూతన వంతెన గత సంవత్సరం కూలిపోవడం బాధితులకు శాపంగా మారింది. చివరికి పురిటినొప్పుల బాధతో ఉన్న గర్భిణీని ఎడ్లబండిపై వాగు దాటించి ఐటీడీఏ అంబులెన్స్‌కు ఫోన్ చేయగా వాహనంలో గత వారం రోజులుగా డీజిల్ లేకపోవడం ఇక్కడి మెడికల్ ఆఫీసర్ నిర్లక్ష్యానికి నిదర్శనం. సుమారు మూడు గంటల ప్రసవ వేదన అనంతర ఆ మహిళ మగ శిశువుకు రోడ్డుమీదనే జన్మనివ్వడం మానవత్వం ఉన్న మనుషుల హృదయాలను కలచివేసింది. అనంతరం కుటుంబీకులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా వెంటనే స్పందించి వచ్చిన వాహనంలో రాత్రి ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తల్లి బిడ్డలను తరలించారు. ఈ ఘటనపై వైద్యాధికారులపై పాలకులపై తీవ్రస్థాయిలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- బాధిత మహిళను పరామర్శించిన జాన్సన్ నాయక్...**

రోడ్డుమీద మహిళ ప్రసవించిన ఘటన తెలుసు కున్న ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సదరు బాలింతను పరామర్శించి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తన కుటుం బానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

పెంబి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శాశ్వత వైద్యాన్ని నియమించాలి...

**- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా నాయకులు**

పెంబి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు నిర్లక్ష్యంగా ఉన్నాయని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా నాయకులు మంచికంటి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాత్రి సమయాలలో సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని, రెగ్యులర్ ఎంబీబీఎస్ డాక్టర్‌ని నియమించాలని అన్నారు. ఆసుపత్రిలో నీటి వసతి సరిగ్గా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.





# నిర్మల్ వార్త

## నిర్మల్ డీఎస్పీని కలిసిన ఆర్టీసీ డిపో మేనేజర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతిమరెడ్డి శుక్రవారం రోజు నిర్మల్ డీఎస్పీ అల్లూరి గంగారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. బస్టాండ్‌లోకి విరివిగా ఆటో వస్తున్నా యని, ఏదైనా బస్సు వచ్చిదంటే చాలు బాస్సులో నుంచి ప్రయాణీకులు దిగకముందే డోర్‌ముందు ఆటోలు ఆపుతున్నారని, ఆర్టీసీ సిబ్బంది ఎంత వారించినా గొడవలకు దిగుతున్నారని అన్నారు. ఆటోలను కొద్దిగా కంట్రోల్ చేయడానికి పోలీసు అవసరమని ఆమె తెలిపారు. అలాగే శివాజీ చౌక్‌లో బస్సును ఆపరాకుండా ఆటోలు పెడుతున్నారని తెలిపారు. బస్టాండ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయించాలని, బస్టాండ్‌లో జేబు దొంగలు ఎక్కువయ్యారని డిఎస్పీకి తెలిపర్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్ పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ విజయానికి సమిష్టిగా కృషిచేద్దాం

**- ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డికి అభినందనల వెల్లువ**

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్ నియోజకవర్గంలో మళ్లీ విఠల్‌రెడ్డిని గెలిపించి హ్యాట్రిక్ విజయం సాధిద్దామని నాయకులు అన్నారు. బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ముధోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గడ్డిగారి విఠల్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ముధోల్ మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్‌ఖాన్, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే విఠల్‌రఎడ్డిని ముధోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి శుబాకాంక్షలు తెలిపారు. గజమాల , శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషిచేస్తు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని ఆయనకు మరోమారు టిక్కెట్టు కేటాయించడం సంతోషించదగ్గ పరిణామం అని అన్నారు. ఎమ్మెల్యేపై సీఎం కేసీఆర్ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సరళ శ్రీనివాస్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాళిద్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్య క్షుడు దురా ప్రసాద్, నితిన్‌గౌడ్, నాయకులు సాయిబాబా, ప్రవీన్, మల్లేష్, తదితరులు ఉన్నారు.



# బీఎస్పీ ద్వారానే బీసీలకు రాజకీయ అవకాశాలు

**బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ బట్టు రామచంద్రం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బహుజన సమాజ్ పార్టీ ద్వారానే బీసీలకు సరైన రాజకీయ అవకాశాలు లభిస్తాయని సిరిసిల్ల జిల్లా బీఎస్పీ ఇంచార్జ్ బట్టు రామచంద్రం అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో మండల స్థాయి బీఎస్పీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన పార్టీలయిన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కేవలం రాజకీయ వ్యాపారులకు, పెట్టుబడిదారులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నాయని అన్నారు. అందుకు నిదర్శనమే రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల పార్టీ అభ్యర్థులను ప్రకటించిన విధానంతో తేటతెల్లమవుతుందన్నారు. రాష్ట్ర బహుజన పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉన్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని జనాభా ప్రకారం 60 నుండి 70 స్థానాలు బీసీ వర్గాలకు కేటాయించనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాలకు రాజకీయ వాటా అందించే పార్టీ కేవలం బీఎస్పీ ఒక్కటేనన్నారు. బహుజనులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇప్పటికైన పెట్టుబడి దారుల పార్టీల్లో పల్లకి మోసే బోయలవలే కాకుండా, రాజ్యాంగ హక్కులు పంచే వాటాదారులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కర్రోల్ల రాజు, ఉపాధ్యక్షుడు కరికె సతీష్, బర్కుటం తిరుపతి, జిల్లా ప్రచార కార్యదర్శి యారపు రాజబాబు, నియోజకవర్గ అధ్యక్షులు లింగంపల్లి మధుకర్, కమిటీ సభ్యులు ఇరిగి పర్శరాములు, మహిళ అధ్యక్షురాలు మానపల్లి, నాయకులు అక్కం దేవరాజు, కొత్త నాగర్జున, కొంగరి సతీష్‌లు పాల్గొన్నారు. గ్రామశాఖ బీఎస్పీ అధ్యక్షులుగా ఎర్రోళ్ల బాలకిషన్, ఉపాధ్యక్షులుగా దాసరి నిరంజన్‌లను ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని గంభీరావుపేట తహసీల్దార్ లగిశెట్టి భూపతి శుక్రవారం కోరారు. శనివారం, ఆదివారం రెండు రోజులు బిఎల్ఓలు మండలంలోని ఆయా గ్రామాలలో అందుబాటులో ఉండి ఓటుహక్కు నమోదు చేయనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండి ఓటు హక్కు లేనివారు ఫాం 6,7 ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితాలో తప్పులు ఉండి మార్పులు చేర్పులు చేయతలచిన వారు ఫాం 8 ద్వారా నమోదు చేసుకోని సరిచేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్క బిఎల్ఓలు రెండు రోజులు అందుబాటులో ఉండి ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టాలన్నారు. ఓటు హక్కులేని ప్రతీ ఒక్కరు ఇట్టీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



శ్రావణమాస పర్వదినం పురస్కరించుకుని గంభీరావుపేట మండలంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని సంతోషిమాత, మార్కెండేయ ఆలయంలో పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలలో పాల్గొని అమ్మవారిని పూజించారు. వరలక్ష్మీ వ్రతాలు పురస్కరించుకుని మహిళలు ఉపవాస దీక్షలు చేశారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో పెద్ద ఎత్తున మహిళలు వ్రరలక్ష్మీ వ్రతాలలో పాల్గొని అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్**

జమ్మికుంట, ప్రభాత వార్త:

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడికి వెళ్తున్న బిజెపి శ్రేణులను జమ్మికుంట పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... బిఆర్ఎస్ పార్టీ 2018 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన అనేక రకాల హామీలు అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తి అయినప్పటికి హామీలు నెరవేర్చడంతో సిఎం పూర్తిగా వైఫల్యం చెందాడని తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడితే మా బతుకులు బాగుపడతాయని, తెలంగాణ ప్రజలు ఉద్యమాలు చేసి అనేక మంది ఉద్యమకారులు ఆత్మబలిదానాలు చేసుకుంటే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మోతే స్వామి, కార్యదర్శి మొడం రాజు, ఓబిసి మోర్చా అధ్యక్షుడు బూరుగుపల్లి రాము, గరిగంటి శ్రీధర్, రాచపల్లి రాజ్ కుమార్, గిరవేణి ఐలయ్య, గుండ్ల రాజ్ కుమార్, ఉయ్యాల రాకేష్, తిరుపతి రావు, అనిల్, మల్లేష్,

# జగదాండ ఆలయంలో వరలక్ష్మీ వ్రతాలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామంలోని జగదాంబ ఆలయంలో శ్రావణ మొదటి శుక్రవారం సందర్భంగా భక్తి శ్రద్ధలతో జగదాండ ఆలయంలో వరలక్ష్మీ వ్రతాలు,పూజలు నిర్వహించినట్లు గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ తెలిపారు. జగదాంబదేవికి పండ్లరసాలు,పంచామృతాలతో అభిషేకాలు,లలిత సహస్ర నామార్చన,కుంకుమ పూజలు తదితర నిర్వహించిన పూజలో మహిళలు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు. భక్తులకు గ్రామ పురోహితులు ఆలయ అభివృద్ధి కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కునారంతో పాటు ఆయా గ్రామాల్లో మహిళలు ఆలయాల్లో అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ పూజలు,వ్రతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నిట్టూరి త్రిలోక్ శర్మ,సర్పంచ్ డొంకెన విజయ మొగిలి,ఎంపిటిసి కొల్లూరి రమ రాజమల్లు,ఆలయ అభివృద్ధి కమిటీ నారగోని లక్ష్మణ్,సిరిపురం రమేష్,దాసి శ్రీనివాస్,భూమిరెడ్డి,పసుపునూటి అయిలయ్య,గూళ్ళ రాజు,గీట్ల శ్రీలత మల్లారెడ్డి,బుర్ర వసంత,ఉప్పుల స్వరూప,కర్రె సులోచన,వరాల చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లేవల్ ఎస్‌జిఎఫ్ టార్గెట్ బాల్ టోర్నమెంట్‌కి శ్రీకృష్ణవేణి టాలెంట్ విద్యార్థుల ఎంపిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




సిరిసిల్ల పట్టణంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు స్టేట్ లెవట్ ఎస్‌జిఎఫ్ టార్గెట్ బాల్ సెలక్షన్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి తెలిపారు. టోర్నమెంట్‌కు ఎంపికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో అభినందించారు. నర్సంపేటలో శనివారం జరుగబోయే టార్గెట్ టోర్నమెంటుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థులు స్పోర్ట్స్‌లో రాణించేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

# టైర్ల దొంగతనం కేసులు చాకచాక్యంగా చేధించిన జమ్మికుంట పోలీసులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



టైర్లు దొంగలించిన దొంగలను జమ్మికుంట పోలీసులు శుక్రవారం చాకచాక్యంగా పట్టుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ట్రాక్టర్ టైర్ల దొంగతనాల పై హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... శుక్రవారం మధ్యాహ్నం సమయం 1.30 ప్రాంతంలో కొత్తపల్లి లో పెట్రోలింగ్ చేయుచున్న పోలీస్ వాహనం చూసి ఇద్దరు వ్యక్తులు పోలీసులు తమ దొంగతనం విషయం తెలుసుకుని వారు వారి కోసమే వస్తున్నారని, టైర్ల లోడుతో ఉన్న ట్రాలీ నెంబర్ టిఎస్ 02 యుసి 3962 తో పారిపోతుండగా ఇన్స్పెక్టర్ బర్పాటి రమేష్ తన సిబ్బందితో వారిని పట్టుకుని, విచారించగా నిందితులు జమ్మికుంట మండలం వావిలాల గ్రామానికి చెందిన పురమ శ్రీనివాస్ (27), నెల్లి వంశీ (21) ఇద్దరు కలిసి ట్రాలీలో ఉన్న ట్రాక్టర్ టైర్లు తాము వివిధ గ్రామాల్లో దొంగలించామని, రైతులు వ్యవసాయ పనులు కోసం టైర్లు తీసివేసి కెజివిల్స్ అమార్చుకోగా తీసిన టైర్లను రైతులు భద్రపరుచుకోగా తాము గత జూలై 29, 2023 న రాత్రి సమయంలో బిజిగిరి షరీఫ్ గ్రామ శివారులో రాచపల్లి సమ్మయ్యకు చెందిన రెండు ట్రాక్టర్ టైర్లు, వెంకటేశ్వరపల్లి గ్రామ శివారులో బోయిని అనిల్ కు చెందిన రెండు ట్రాక్టర్లు, ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామ శివారు నుండి రెండు ట్రాక్టర్ టైర్లు, హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామ శివారుల నుండి రెండు ట్రాక్టర్ల టైర్లు, చెల్పూరు గ్రామ శివారుల నుండి రెండు ట్రాక్టర్ల టైర్లు, చెల్పూర్ గ్రామ శివారుల నుండి రెండు ట్రాక్టర్ల టైర్లు డెస్క్ సహా దొంగలించామని నిందితులు ఒప్పుకున్నారని వీటి విలువ సుమారు 6 లక్షల పైన ఉంటుందని ఏసిపి జీవన్ రెడ్డి తెలిపారు. ట్రాక్టర్ యజమానుల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణ సిఐ బి. రమేష్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్స్ నెల్లి మోహన్ సదానందం, కానిస్టేబుల్ సురేందర్ చాకచాక్యంతో నిందితులను పట్టుకున్నారని, ఈ సందర్భంగా కేసు చేదించిన సిఐ బర్పాటి రమేష్ ని, పోలీస్ సిబ్బందిని ఏసిపి జీవన్ రెడ్డి అభినందించారు.

# మృతుని కుటుంబానికి యుప్ టివి అధినేత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రానికి చెందిన పాటి మధు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి తమ నాయకులను శుక్రవారం పరామర్శికు పంపించగా వారు పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారు వారి కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ హామీద్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, లోకేష్, ప్రభాకర్, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

# సర్ధార్ సర్వాయిపాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరించిన గౌడ కార్పొరేషన్ పల్లె రవి గౌడ్, ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుజన వీరుడు సర్ధార్ సర్వాయిపాపన్న విగ్రహాన్ని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి గౌడ్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బలహీన వర్గాలను ఆనాటి సమాజంలో జామిందార్లు, జాగిర్ధాలు చేస్తున్న అరచకాలను చూసి సహించలేక సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన వీరుడు కడుపు మండి కత్తి పట్టిన తెలంగాణ వీరత్వానికి పరక్రమానికి ప్రతీక సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప పోరాటయోధుడు అతనితో పాటు 12 మంది కలిసి ఒక వ్యక్తి మాత్రమే కాదు ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన వీరుడు కడుపు మండి కత్తి పట్టిన తెలంగాణ వీరత్వానికి పరక్రమానికి ప్రతిక సర్ధార్ సర్వాయిపాపన్న గౌడ్ గొప్ప పోరాట యోధుడు అతనితో పాటు 12 మంది కలిసి ఒక వ్యక్తి మాత్రమే కాదు ఒక శక్తి అని నిజం పాలనపై తిరుగుబాటు చేసి ఆ పాలనపై యుద్ధం ప్రకటించిన ఆయన మన ప్రాంతంలో పుట్టడం మన అధృష్టమని వారు కొనియాడారు. హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఏర్పాటుకు భూమి పూజ చేస్తారని వచ్చే సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాల రోజున విగ్రహాలు ఆవిష్కరించడం జరుగుతుందని ప్రభుత్వం మూడు కోట్లు కేటాయించిందని, 33 జిల్లాలో అధికారికంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు జరిగాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బిరుదు రాజమల్లు, అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, ఎంపిపి కునారపు రేణుక దేవి, ఏఎంసి వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్, మాజీ జడ్పిటిసి బాలసాలు సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, నాగపురి రవి గౌడ్, వివిధ సంఘాల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థిగా కిశోర్ నాయక్ దరఖాస్తు

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియోజకవర్గానికి చెందిన గుగ్లావత్ కిశోర్ నాయక్ దరఖాస్తును సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీనినమ్ముకుని కాంగ్రెస్ పార్టీకి ఒక సైనికుడిలా పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటంచేస్తూ నిరంకుశ పాలన చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రశ్నిస్తూ ప్రజల మధ్యలో ఉన్న నేను ఖానాపూర్ నియోజకవర్గ వ్యక్తిగా పార్టీ నన్ను గుర్తిస్తుందనే నమ్మకంతో ప్రజా సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తూ నేడు గాంధీభవన్‌లో పార్టీ అదినాయకత్వానికి దరఖాస్తు సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు శెట్టిశ్యామ్ మోహన్‌రావు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ మడిగెల, ఎన్ఎ స్‌యుఐ నాయకులు డింపుల్, యూత్ కాంగ్రెస్ నాయకులు సురేంధర్, జాడిసిద్దు, సాయిరామ్, రాకేష్, వినయ్, నవీన్, మహేష్, విజయ్ నియోజకవర్గ యువ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ నాయకత్వంలో శుక్రవారం రోజున ఆయా మండలాలకు చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ భుక్యా జాన్సన్ నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయా మండలాల యువకులు తెలిపారు. అనంతరం ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్‌ని ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, భుక్యా జాన్సన్ నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులుగా నేరెళ్ల శ్రీదర్ గౌడ్

వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యాక్షులుగా నేరెళ్ల శ్రీదర్ గౌడ్,బిసి సెల్ పట్టణ ఉపాధ్యాక్షులుగా మెండే రాజులను నియమిస్తూ నియామక పత్రాన్ని శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సాగరం వెంకటస్వామి అందజేశారు. ఈ సందర్భంగా నేరెళ్ల శ్రీదర్ గౌడ్, రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి సహాయశక్తుల కృషి చేస్తానన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఆది శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సాగర వెంకటస్వామి, ప్రత్యేకమైన కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, నాగుల రాముగౌడ్,పోతుగంటి వెంకన్న, దాడి మల్లేశం, మండే రాజు, పబ్బ శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత సమ్మెకు అనుమతి కోరుతూ మున్సిపల్ చైర్మన్,కమీషన్‌లకు వినతి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మున్సిపాలిటిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎలక్ట్రికల్ వర్కర్లు, బిల్ కలెక్టర్లు, సిస్టం మేనేజర్ అండ్ అసిస్టెంట్‌లుగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో 15 సంవత్సరాల నుండి 20 సంవత్సరాలుగా వివిధ విభాగాల్లో పనులు చేస్తున్నామని సీఎం కేసిఆర్ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే వర్కర్ల శ్రమను గుర్తించి మాకు నిజమైన భరోసా కల్పించేలా మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ వర్కర్లును రెగ్యూలర్ చేయాలని ఇచ్చిన వినతిలో పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు శాంతియుతంగా సమ్మెను చేయుటకు అనుమతి కోరుతూ మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ ఎస్ అంజయ్యలను కోరినట్లు వారు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడికి సన్మానం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన గోపు బాలరాజును బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి గోపు బాలరాజును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ మండలానికి రాష్ట్ర స్థాయిలో అవకాశం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వేములవాడలో బిజెపి జెండా ఎగురవేసే విధంగా మరింత ఉత్సాహంగా కలిసి పనిచేస్తామన్నారు. వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి రవికిషోర్, ఉపాధ్యక్షులు ఎగుర్ల అనిల్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేష్, ఓబిసి ఉపాధ్యక్షులు ఏడుమ్యాకల మధుకర్ పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నేరెళ్ల శ్రీధర్‌గౌడ్

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నేరెళ్ల శ్రీధర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి శ్రీధర్‌గౌడ్‌కు నియామకపత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా కృషిచేస్తామన్నారు. వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. తన నియామకం పట్ల మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, నాగుల రాముగౌడ్, పోతుగంటి వెంకన్న, దాడి మల్లేశం, మండే రాజు, పబ్బ శ్రీనాథ్, తదితరులు ఉన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## ఘనంగా బీపి మండల్ జయంతి వేడుకలు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



బీసిల అభివృద్ధి కోసం జీవితాంతం కృషిచేసిన బీపి మండల్ సేవలు చిరస్మరణీయమని బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానికంగా నిర్వహించిన బీసి మండల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1990 ఆగస్టు 7వ తేదీన బీసిలకి మొట్ట మొదటి సరిగా రిజర్వేషనన దొరికిన రోజు అని దానికి కారణం అయిన బీపి మండల్‌ని బీసి సమాజం ఆరాధ్య దైవంగా కొలుస్తుందని గుర్తు చేశ్యారు. అప్పటి నుండచే జాతీయ స్థాయిలో బీసిలకి గుర్తింపు లభించిందని ఆయన జీవితాంతం బీసిల అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన జూజుల జక్కయ్య, కార్యదర్శి మిట్ట తిరుపతి మాలీ సంఘం జిల్లా అధ్యక్షులు నాగోషే శంకర్ పటేష్ బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార, బీసి యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, ఆసిఫాబాద్ సహకార సంఘం ఉపాధ్యాక్షులు రుకుం ప్రహ్లాద్, బీసి సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు సిరికొండ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ప్లీనరి సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :

మున్నూరు కాపుల ప్లీనరీ సన్నాహక సమావేశాన్ని జయప్రద్రం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్ట వెంకన్న, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని జలవిహార్‌లో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అధ్యక్షతన జరిగే ప్లీనరి సన్నాహక సమావేశంలో మున్నూరు కాపులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలు

కడెం, ప్రభాతవార్త :



వరలక్ష్మి వ్రతం వేడుకలు నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో మహిళలు భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఒక్కపొద్దులతో ప్రసాదాలు పలహారాలు సిద్దంచేసి లక్ష్మి అమ్మ వారికి భక్తి శ్రద్దలతో సమర్పించి అమ్మవారికి వరలక్ష్మి వ్రతోత్సవ కార్యక్రమాలను ఘనంగా జరుపుకుంటున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కో హటావో.. తెలంగాణ కో బచావో

**-ఎమ్మెల్యే కృష్ణ ఘుజ్జె**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
కేసీఆర్‌కో హటావో..తెలంగాణ కో బచావో అని ఎమ్మెల్యే కృష్ణ ఘుజ్బె అన్నారు. బీజేపీ అసెంబ్లీ ప్రవాస్ యోజన కార్యక్రమం తలమడుగు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టమని తెలంగాణ రాష్ట్రానికి నిధులను మంజూరు చేస్తే వాటిని వారి సొంత అవసరాలకు బీఆర్ఎస్ నాయకులు వాడుకున్నారన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు విలువ లేకుండా చేస్తున్న కేసీఆర్‌కి సమయం దగ్గర పడిందన్నారు. మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరబోతుందనన్నారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జి సూర్యకాంత్ గిత్త, ఆడె మానాజీ, సాకటి దశరథ్, బాబారావు అంటే, శేఖర్, బాబారావు పటేల్ మండల అధ్యక్షులు భువనగిరి స్వామి, సోమ ప్రవీణ్‌రెడ్డి,



ధనంజయ, అశోక్, మనోహర్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, అశోక్, సుభాష్, నర్సా రెడ్డి, నవీన్; విజయ్, రవీంద్ర, రవి, కైలాష్ పాల్గొన్నారు.

# విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత

**ఉట్నూర్, ప్రభాతవార్త:**
పెందూర్ విషంరావు తనయుడు విఘ్నేష్‌కి ఛత్తీష్‌గడ్‌లోని రాయపూర్ ఎన్ఐటీలో సీటు రావడంతో వారి తండ్రిని శుక్రవారం ఉట్నూర్ ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పాయ్‌పై చేతుల మీదుగా సన్మానించారు. అలాగే వారికి రూ.20వేలు ఆదివాసీ హెల్ప్ లైన్ సెంటర్ కొట్నాక్ భీమ్‌రావు ఏటీప రాష్ట్ర సహాయ కార్యదర్శి 5వేలు డాక్టర్ వల్ల భరత్ రూ.5వేలు అలాగే 20 మంది విరాళాలు అందించారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, రాజ్‌గోండు సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావు, ఆదివాసీ హెల్ప్ లైన్ సెంటర్ సభ్యులు ఆత్రం రాజ్,



కుర్సెంగా మారుతి ఉన్నారు.

# ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు లిస్టులో పేరు, మార్పులు, చేర్పులు ఉంటే తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. గ్రామాల్లో ఓటు హక్కు వినియోగం ఓటు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బీ రమేశ్, సిబ్బంది ఉపేందర్, బీఎల్‌ఓలు ఉన్నారు.

# సామూహిక వరలక్ష్మీ వ్రతం



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని శుక్రవారం శిశు మందిర్ పాఠశాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు పాల్గొని వరలక్ష్మి వ్రతాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ బెజ్జారం గణేష్ వారి యొక్క సతీమణి విజయ పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు మేన, ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సదుపాయాలు కరువు

**-ఇబ్బందులు పడుతున్న రోగులు**

**-పట్టించుకోని అధికారులు**



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరైన సదుపాయాలు లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. శుక్రవారం జ్వరంతో గత కొద్ది రోజులుగా బాధపడుతున్న కొందరు రోగులు ఆరోగ్య కేంద్రంలో చూపించుకోవడానికి వచ్చి నిరసంతో ఉండగా వారి యొక్క కుటుంబీకులు గ్లూకోస్ పెట్టమని కోరారు. ఆస్పత్రి యొక్క సిబ్బంది గ్లూకోస్ బాటిల్ లేవని చెప్పడం జరిగింది. డాక్టర్ సద్దాంని వివరణ కోరగా గత 15 నుంచి20 రోజుల క్రితం నుంచే గ్లూకోజ్ బాటిల్ రావడం లేదని, గ్లూకోజ్ బాటిల్‌ని టేష్టి చేయడం జరుగుతుందని, అయిన తర్వాత పంపిస్తామని తెలపడం జరిగిందని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో గ్లూకోజ్ బాటిల్ లేక పోవడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

# మారుమూల ప్రాంతాలలో వైద్యం అందుబాటులో ఉండాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త :**



మారుమూల ప్రాంతాలలో వైద్యం అందుబాటులో ఉండాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర సెక్రటరీ కొట్టూరి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మల్ జిల్లాలో రోడ్డు బాగా లేకపోవడం అంబులెన్స్‌లో డీజిల్ లేకపోవడం వంటి కారణాలతో రోడ్డు పక్కనే ఓ మహిళ ప్రసవించడం చాలా బాధాకర విషయమన్నారు. దీనికి కారణమైన 108 సిబ్బందిని కూడా విధుల నుంచి బహిష్కరించాలన్నారు. ఈసమావేశంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

# సనాతన హిందూ ధర్మంలో వచ్చే పండుగలకు విశేష ప్రాధాన్యత

**-ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
సనాతన హిందూ ధర్మంలో వచ్చే పండుగలకు విశేష ప్రాధాన్యత ఉందని, భక్తిభావం ఉట్టిపడేలా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని భక్తి ప్రవత్తుల నడుమ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై వరలక్ష్మీ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు జరిపి జ్యోతిని వెలిగించారు. అదనపు కలెక్టర్ శ్యామల దేవి వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి కార్యక్రమ అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి గెడం మాదవ్,కోశాధికారి సూర్యకాంత్, సభ్యులు రవీందర్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని బీసీ గురుకుల హాస్టల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డాక్టర్ హుమేరా మాట్లాడారు. హాస్టల్ పరిసరాల చుట్టూ పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం హాస్టల్‌లోని వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఇంటింటికి తిరుగుతూ డ్రై డేను నిర్వహించారు. ఈకార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ గోకుల్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ రమేశ్ పాల్గొన్నారు.

# ఇంటి నుంచి వెళ్లి శవమై కనిపించి..



**జైనథ్, ప్రభాతవార్త:**
మండలంలోని దీపాయిగూడ గ్రామానికి చెందిన క్యాతం గంగారెడ్డి అనే వ్యక్తి జైనథ్‌లోని వైన్స్ పక్కన చేనులో ముళ్ల పొదాలల్లో మృతి చెంది ఉన్నట్లు గురువారం రాత్రి స్థానికులు గుర్తించారు. ఈమేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. గంగారెడ్డి గత మూడు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లగా ఎక్కడ ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు మృతుని కొడుకు ఫిర్యాదు చేశాడు. ఇంతలోనే గంగారెడ్డి శవమై కనిపించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తప్పులు లేకుండా ఓటరు

**జాబితా తయారు చేయాలి**

**- మంచిర్యాల ఆర్డీవో రాములు**

నస్పూర్, ప్రభాతవార్త



తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలని మంచిర్యాల ఆర్డీఓ రాములు తెలిపారు. శుక్రవారం నస్పూర్ పట్టణంలోని సింగరేణి అతిథి గృహంలో నస్పూర్ మండల బూత్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఆర్డీఓ మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితా తప్పులు లేకుండా తయారు చేయడానికి పిడబ్ల్యుడి,విఐపి, ఓల్డ్ ఏజ్ ఓటరు జాబితాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికలు సమర్థవంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్, మున్సిపల్ కమీషనర్ టి.రమేష్, మంచిర్యాల ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారి జ్యోత్స్న, బూత్ స్థాయి అధికారులు, ఎఫ్‌పి షాప్ డీలర్లు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు రెండు వ్రాత పరీక్షలు నిర్వహించడం సరికాదు

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి యాజమాన్యం అంతర్గత అభ్యర్థులకు ఒకే రోజు రెండు వ్రాత పరీక్షలు వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించడం సరికాదని హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 27న శ్రీరాంపూర్ ఏరియాకు సంబంధించిన శాంప్లింగ్ మజ్దూర్ వ్రాత పరీక్షకు స్థానికంగా, ఐటి ప్రోగ్రామర్ వ్రాత పరీక్షకు కొత్తగూడెంలో హాజరు కావాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు యాజమాన్యం కాల్ లెటర్లు జారీ చేసినట్లు తెలిపారు. కొంత ఉద్యోగులు రెండు వ్రాత పరీక్షలు దరఖాస్తు చేసుకున్నారని, గత కొన్ని రోజులుగా వ్రాత పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారని, యాజమాన్యం ఒకే రోజు రెండు వేర్వేరు ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహిస్తుండటంతో ఉద్యోగులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. యాజమాన్యం తక్షణమే స్పందించి వేర్వేరు తేదీల్లో వ్రాత పరీక్షలు నిర్వహించాలని కోరారు.

## రాజేశ్వర్ రావును సన్మానించిన పాస్టర్లు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా ఎన్నికైన డి. రాజేశ్వర్ రావును మంచిర్యాల జిలా ఐపిఏయంఆర్ అసోసియేషన్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శుక్రవారం రాష్ట్ర రాజధానిలో గృహకల్ప కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఐపిఏయంఆర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవ. ఆర్. ఐజయ్య, సెక్రటరీ పాస్టర్ యస్. సామ్యేలు, ట్రెజరర్ పాస్టర్ జునియా కన్నూరి, పాస్టర్లు జాన్ ప్రసాద్, స్వామి జాకబ్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు బీజేపీ కార్యకర్తల ముఖ్య సమావేశం

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ అసెంబ్లీ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా శనివారం జీఎం ఫంక్షన్‌హాల్‌లోఉ బీజేపీ కార్యకర్తల ముఖ్య సమావేశం శనివారం ఉందని బీజేపీ నాయకులు తాటివార్ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహారాష్ట్రలోని నాయగాం ఎమ్మెల్యే రాజేష్ సంబాజి పవార్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఓటర్ జాబితా సవరణపై దిశా నిర్దేశం



కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త

టిపిపి ఆదేశాల మేరకు కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో 36బూత్‌లలో బిఎల్ఏలను నియమించినట్లు శుక్రవారం తెలిపారు. ప్రతి బూత్‌లో ఓటరు జాబితా సవరణ గురించి దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. బిఎల్ఏలకు బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ముద్రించిన పోస్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఇట్టి పోస్ట్ కార్డులను ప్రతి ఒక్క కార్యకర్త పోస్ట్ చేయవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు రఘురాం నాయక్, అంగజాల అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివాసాయి, మాజీ ఎంపిపి రాజనర్సయ్య, నాయకులు కిరణ్,ముద్దం బాపు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు**

కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త

18సంవత్సరాలు నిండిన యువతకు, వయోజనులై ఓటరు జాబితాలో పేరు నమోదు కానీ వారి కొరకు నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఓటరు నమోదు కొరకై దరఖాస్తులు పోలింగ్ ప్రాంత బిఎల్ఓకు గాని, తహశీల్దార్ కార్యాలయం నందు గానీ, మీసేవా నందు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ నాగరాజు తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని సంబంధీకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు

కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి అన్నారు. శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న బిజెపి నాయకులను అడ్డుకొని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి వాగ్దానాల హామీలను మోసగిస్తున్నారన్నారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, ప్రధాన కార్యదర్శులు గంట అంకయ్య, పూసాల రాజేంద్ర ప్రసాద్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, మండల కార్యదర్శి బొంతల రవీందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ ప్రవాస్ యోజన కార్యక్రమం



ఆదిలాబాద్,ప్రభాతవార్త:

శాసన సభ్యులు అసెంబ్లీ ప్రవాస్ యోజనలో భాగంగా బోథ్ అసెంబ్లీకి ముఖ్యఅతిథులుగా మహారాష్ట్ర జిల్లా ఘడ్‌చిరోలి అర్మోలి నియోజక వర్గ ఎమ్మెల్యే కృష్ణ ఘజ్బే శుక్రవారం తలమడుగు, తాంసి మండల సమావేశంలో తలమడుగు మండలంలో నిర్వహించారు. ఈసమావేశంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు, పోలింగ్ బూత్ అధ్యక్షుడు, మండల, జిల్లా బాధ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సాయిలింగి గ్రామంలోని సాయి వృద్ధాశ్రమంను సందర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు రత్నాకర్‌రెడ్డి,గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ పాల్గొన్నారు.

## ముధోల్ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.ఎం.సుధాకర్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో నూతనంగా ముధోల్‌లో నూతన డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి కమీషనరల్ కాలేజియేట్ యెడ్యుకేషన్ వారికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. కళాశాలలో ఇప్పటి వరకు ఏ కళాశాలలో అడ్మిషన్లు పొందని విద్యార్థులు ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 4వ తేది వరకు దోస్తు 1 స్పెషల్ డ్రైవ్ ద్వారా రూ.400లు కట్టి వివరి అడ్మిషన్ల కొరకు అప్లై చేసుకోవాల్సిందిగా సూచించారు. ఎన్నో సంవత్సరాల కలగా ఎదురుచూస్తున్నా ముధోల్ ప్రాంత ప్రజలకు ఈ కళాశాల ఏర్పాటు కావడం హర్షణీయం. కావున మొదలైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు తీసుకుని ఈ కళాశాల ఏర్పాటు సార్థకతను నిలుపుకుంటూ కళాశాలను అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, విద్యార్థులు మేధావులు అందరూ సహకరించాలని పేర్కొన్నారు. కళాశాల పరిసరాలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్‌తో కలిసి పరిశీలించారు. వివరాలకు విద్యార్థులు 9908393217 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## దశాబ్ది వనాన్ని సందర్శించిన అధికారులు

కడెం, ప్రభాతవార్త :

కడెం మండలంలోని డిఆర్‌డివో అధికారి శుక్రవారం రోజున దశాబ్ది వనాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా దశాబ్ది సంపద వనాల పనులను సమర్థవంతంగా చేపట్టి తర్వాత పూర్తి చేయాలని డిఆర్‌డివో విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడెం సర్పంచ్, అధికారులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 పై అవగాహన



పెంబి, ప్రభాతవార్త :

చందమామపై చంద్రయాన్-3 విజయవంతం కావడంతో పెంబి మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో విద్యార్థులకు చంద్రయాన్ 3 విజయవంతం గురించి ప్రధానోపాధ్యాయులు పుప్పాల మల్లేష్ విద్యార్థులకు వివరించారు. ప్రపంచంలోనే మొదటిసారి ఘనత సాధించిన భారత దేశ ప్రగతిని చాటిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుప్పాల మల్లేష్, ఉపాధ్యాయులు కైలాస్, సుజాత, వినోద్ సౌజన్య, శిరీష, శ్రీలత పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి , ప్రభాతవార్త :

జిల్లాలోని 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతీ ఒక్కరూ తమ వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఓటరు జాబితాలో పేరు నమోదు కొరకు జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు సతీమణి రేవతితో కలిసి ఫారం.6ను బూత్ స్థాయి అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ సెప్టెంబర్ 19వ తేదీ వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉన్నందున జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు తమ వివరాలను నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలని తెలిపారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని , జిల్లాలో వయసు అర్హత గల ప్రతీ ఒక్కరి పేరు ఓటరు జాబి తాలో ఖచ్చితంగా నమోదు చేయా లని తెలి పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, సంబంధిత అది .కారులు, తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు
# ఓటు నమోదు చేసుకోవాలి
### - ఓటరు నమోదు అధికారి రాములు

నస్పూర్, ప్రభాతవార్త

జిల్లాలో 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాలని ఓటరు నమోదు అధికారి రాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2వ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2023లో భాగంగా ఈనెల 26, 27, సెప్టెంబర్ 2,3 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, 18 సంవత్సరాలు వయస్సు నిండిన వారు, అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండబోయే వారు ఓటరుగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫారం-6 ద్వారా నూతన ఓటరు నమోదు, ఫారం-7 ద్వారా ఆక్షేపణలు, ఫారం-8 ద్వారా సవరణలు, పోలింగ్ కేంద్రం మార్చుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు బూత్ స్థాయి అధికారి వద్ద కానీ, ఆన్‌లైన్‌లో ఓటర్స్.ఈసిఐ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా, ఓటర్ హెల్ప్‌లైన్ మొబైల్ ఆప్ దా ్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## కొలాం భాష సంస్కృతి పరిరక్షణకు
# కృషి చేయాలి
### -ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పాయ్

ఉట్నూర్, ప్రభాతవార్త:



కొలాం భాషా సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ కుంరంభీం ప్రాంగ ణంలోని సమావేశ హాల్‌లో నిర్వహించిన కొలామి వికీపీడియా అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ కొలాం భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. పూర్వం నుంచి వచ్చిన భాషను పరిరక్షజంచుకుంటూ మౌఖికంగా ఉన్న కొలామి భాషను వికీపీడియాలో లిఖిత పూర్వకంగా నమోదు చేయడం శుభ పరిణామమన్నారు. కథలు, పాటలు భద్రపర్చడానికి బోలి చేతో ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. జానపద విజ్ఞానానికి నమోదు చేయడానికి, భావితరాలకు కొలాం వికీపీడియా ఎంతో దోహదపడుతుందని వివరించారరు. ఈకార్యక్రమంలో కృపాల్ కశ్యప్, సాహితి వేదిక అధ్యక్షులు జాదవ్ బంకట్ లాల్, బోలి చేతో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నేతిసాయి కిరణ్, సినీ గేయ రచయిత చంద్రమౌళి, కొలాం సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టేకం వసంత్‌రావు పాల్గొన్నారు.

# వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలోని మహిళలు తమ తమ ఇండ్లలో నిజ శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వరలక్ష్మి దేవత విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి వివిధ రకాల పువ్వులు, పత్రాలతో పూజించారు. వివిధ రకాల పిండి పదార్థాలతో తయారుచేసిన నైవేద్యాలను సమర్పించారు. పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల ధన, ధాన్య, సంపత్తి, సంతానం కలుగుతుందని మహిళలు తెలిపారు.

## బొగ్గు గనుల్లో మరిన్ని
# రక్షణ చర్యలు చేపట్టాలి

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి బొగ్గు గనుల్లో ప్రమాదాలు జరుగుకుండా యాజమాన్యం మరిన్ని రక్షణ చర్యలు చేపట్టాలని బిజెపి ప్రావాస్ ఎమ్మెల్యే అభిమన్యు దత్తాత్రేయ పవార్, బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ తెలిపారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే6 గనిపై జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ, గత ఎని ్నకల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. సింగరేణి సంస్థ ద్వారా వచ్చే ఆదాయాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకుంటుందే తప్ప కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయడం లేదన్నారు. సింగరేణి కార్మిక కుటుంబాలు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో కనీసం స్వచ్ఛమైన త్రాగునీరు అందించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. సింగరేణి సంస్థను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం వస్తే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు బరుపటి మారుతి, పంచెర్పుల నరేష్, గోల్ల మహేందర్, గోపతి సందీప్, మిట్టపల్లి మొగిలి, సత్రం రమేష్, కొండ వెంకటేష్, సిరికొండ రాజు, చక్రి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చేతుల
# మీదుగా చెక్కుల పంపిణీ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శుక్రవారం రాథోడ్ బాపురావు చేతు మీదుగా కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ చెక్కులు 27, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 7 పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ రైతులకు 24గంటల కరెంట్ ఇస్తూ అంతేకాకుండా రైతు బీమా రైతు బంధు, కళ్యాణలక్ష్మీ అనేక విధాలుగా స్కీమ్‌ల ద్వారా ప్రజలకు ఏదో విధంగా ప్రజలకు సహాయ పడాలన్న ఉద్దేశంతో అనేక స్కీమ్‌ల ద్వారా దళితులకు బంధువుల ద్వారా అనేక విధాలుగా సహాయపడుతున్నారు. ఏ ప్రభుత్వం చేయలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, ఎంఆర్ఓ సంతోష్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీఓ అబ్దుల్ సమద్, సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంతో పాటు పట్టణంలో మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఉదయం నుండే ఆయా ఆలయాలకు మహిళలు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రావనమాసంలో వచ్చే శుక్ర వారాలకు ఎంతో విశిష్టత ఉండడటంతో మహిళలు సాంప్రదాయ బద్దంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి లక్ష్మిదేవిగా దర్శినమివ్వగా మహిళలు సామూహికంగా వ్రతక్రతువులో పాల్గొని అమ్మవారికి పంచామృత అభిషేకాలు, సహస్ర నామార్చనలు, కుంకుమ పూజలు నిర్వహించారు.

**శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతం**

శ్రీ సరస్వతి శిశుమందిర్ ద్వారకానగర్ కాగజ్‌నగర్ పాఠశాలలో సామూహిక వరలక్ష్మి వ్రతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాతృ మండలి, పూర్వ పోషకులు, ప్రస్తుత పోషకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వమించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యాక్షుడు కొండూరి రాజయ్య కార్యక్రమ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు డాక్టర్ దామోదర్, గోవింద రావు, సభ్యులు గుల్లపల్లి భారతి, ఆచార్య బృందం పాల్గొన్నారు.

## సర్వమతాల సంక్షేమం
# బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం
### -ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



సర్వమతాలకు సమ ప్రాధాన్యతను ఇస్తూ దేశంలో ఎక్కడలేని విధంగా సమగ్ర అభివృద్ధికి పాటు పడుతున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే జోగురామన్న స్పష్టం చేశారు. పట్టణంలోని శంకర్‌గూడలో కుమ్ర కులస్థుల ఆరాధ్య దైవమైన బీరప్ప ఆలయ పున: నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ముందుగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానికులు బ్యాంక్ మేళాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కౌన్సిలర్లు రఘుపతి, అశోక్ స్వామి, నాయకులు దిటివి రాజు, రాంకుమార్, ఆలయ కమిటీ సభ్యులు ఐలయ్య పాల్గొన్నారు.

# షీటీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో శుక్రవారం షీటీం సేవలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు షీటీం ఏఆర్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ కె.సురేష్‌కుమార్, అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. షీటీం సేవలపై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని, మహిళలు ఎవరైనా హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు గురైతే షీటీమ్‌ను సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరాఉల, సోషన్ మీడియా వేధింపులు, లింగ సమానత్వం, ఇతర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ లేదా సీటీం నెం. 8712670565కు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు సునిత పాల్గొన్నారు.